జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 30-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8

# ఏజెన్సీలకు.. మధ్యాహ్నం భారం

నల్గొండ, జులై 29 :
విద్యార్థుల కడుపు నింపేందుకు మధ్యాహ్న భోజన ఏజె న్సీ నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు.. ప్రభుత్వం చెల్లించే బిల్లులు ఏమాత్రం పొంతన లేకపోవడంతో వంట చేయడం ఆర్థిక భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు వడ్డించే కోడిగుడ్డు బయట మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.9 ఉండగా, ప్రభు త్వం రూ.6 మాత్రమే చెల్లిస్తుండడం ఎంత వరకు సమంజసమని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి అమలు చేస్తున్న మధ్యాహ్నభోజన పథకం వంట ఏజెన్సీలకు భారంగా మారుతోంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి రోజురోజుకూ పెరుగుతోన్న కూరగాయలు, నిత్యావసర సరుకులతోపాటు కోడిగుడ్ల ధరలు అడ్డంకిగా మారుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పదార్థాలను వండి సకాలంలో వడ్డించే ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లిస్తున్న వంట ఖర్చులు ప్రస్తుత మార్కెట్ ధరలకు ఏమాత్రం సరిపోవడంలేదు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు రవాణా చార్జీలు పెరిగాయి. దీంతో నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్నంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా కూరగాయల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో కోడిగుడ్ల ధరలు సైతం గణనీయంగా పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను అమలు చేయడం కష్టసాధ్యంగా మారిపోతోందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



నానాటికీ పెరుగుతోన్న నిత్యావసరాల ధరలు, ధరలకు అనుగుణంగా భోజన చార్జీల పెంపునకు ఏజెన్సీల డిమాండ్

# గౌతమి పాఠశాలలో 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం

-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- వేధింపులు ఎదురైతే వెంటనే 'షీ టీం' లేదా పోలీసులను సంప్రదించాలి
- మహిళలు బాలికల రక్షణకు తెలంగాణ పోలీసుల ప్రత్యేక ప్రాధాన్యత
- అడిషనల్ ఎస్పీ రమేష్

నల్లగొండ జులై 29,(ప్రజా జ్యోతి):
మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ అన్నారు. షీ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

మిగతా 5లో...




## శివన్న గూడెం ముంపు బాధితుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్
- ఇందిరమ్మ గృహ సదుపాయం అందించాలన్న నిర్వాసితులు
- శివన్న గూడెం బాధితులకు అన్ని వసతుల కల్పనకు అధికారుల కసరత్తు

8 లో..



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**నూతనకల్.. జూలై 29 (ప్రజా జ్యోతి):**
ఈనెల 31న మండల కేంద్రంలోని సమీరా హాస్పటల్ నందు లయన్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సహకారంతో మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్ క్లబ్ మండల అధ్యక్షుడు నాగం సుధీర్ రెడ్డి తెలిపారు బుధవారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నూతన ప్రభుత్వ భావనల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే.



**నాగారం జులై 29 ప్రజా జ్యోతి:**
నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ తహసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం ల పనులను బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఆయన వెంట తహసిల్దార్ దేవేంద్ర ప్రసాద్ ఆర్ఐ జార్జి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు కన్నెబోయిన వెంకట బిక్షం సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న ఉపసర్పంచ్ చిరిక నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.ద

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల సామేలు

**- లబ్ధిదారుల కుటుంబానికి పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు**



**నాగారం జూలై 29 ప్రజా జ్యోతి:**
నాగారం బంగ్లా గ్రామంలో గుంతకండ్ల ధనలక్ష్మివేణుగోపాల్ రెడ్డి దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నూతన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజక వర్గ కో ఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకట బిక్షం ఎం పి డి వో అంజి రెడ్డి సర్పంచ్ లు బయ్యం సుజాత వెంకన్న వంగూరి దామోదర్ గండమళ్ళ లక్ష్మయ్య ఉప సర్పంచ్ చిరిక నరేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి కార్యదర్శి కిరణ్ వార్డు మెంబర్ లు ఈసు కొమిరల్లి నాగరాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువు స్థానం వెలకట్టలేనిది

**- సీఐ ఎస్. రాఘవరావు**

**హాలియా,జూలై29(ప్రజా జ్యోతి):**
పవిత్రమైన గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హాలియా పట్టణంలో సాయిబాబా ఆలయంలో బుధవారం నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో హాలియా సీఐ రాఘవరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువు స్థానం ఎంతో ఉన్నతమైనదని, తల్లిదండ్రుల తర్వాత నైతిక విలువలతో కూడిన మార్గాన్ని చూపేది గురువేనని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ గురువులు చూపిన సన్మార్గంలో నడుచుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్,మాజీ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రొలు యాదగిరి,కౌన్సిలర్ లు చిట్టిప్రోలు శ్రీదేవి



కరుణాసాగర్,చేరుపల్లి ముత్యాలు,బొంగరాల యేసు రాజు,ఆలయ కమిటీ తేలప్రోలు శేఖర్,సక్రు నాయక్,మిట్టపల్లి వాసులు భక్తులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం

**- ఎక్సైజ్ సీఐ**

**భువనగిరి,జులై 29:**
(ప్రజాజ్యోతి)యాదాద్రి,భువనగిరి జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ అధికారి ఆర్.తుక్యా నాయక్ ఆదేశాల మేరకు డిటిఎఫ్ భువనగిరి ఎక్సైజ్ టీం మంగళవారం రోజున ముందస్తు సమాచారంమేరకు,భువనగిరి పట్టణం లోని పహాడీ నగర్ లో ఇంటి.నెం. 1-3-384/2 గల ఒక ఇంటిలో సోదాలు నిర్వహించగా అట్టి ఇంటిలో గంజాయి విక్రయిస్తున్న ఎండీఆజమ్,తండ్రి,కాశీం ను అదుపులోకి తీసుకుని అతని నుండి సుమారుగా (22) గ్రాముల,ఎండు గంజాయిని స్వాధీనం



చేసుకుని తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించగా ఎక్సైజ్ ఎస్సై కే,శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కి తరలించడం జరిగింది.ఈ సోదాలలో డిటిఫ్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాధా క్రిష్ణ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని,డ్రగ్స్ ని విక్రయించిన,నిల్వ వుంచిన, మాదకద్రవ్యాలను,మత్తు పదార్థాలను సేవించిన నేరం కాబట్టి,అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఇన్స్పెక్టర్ వేణు కుమార్ తెలిపారు.

# సివిల్ వివాదంలో ఎస్ ఐ అత్యుత్సాహం

**-కోర్టు విచారణలో ఉన్న భూమిలోకి అక్రమంగా ప్రవేశం,బెదిరింపులు రాజీ కోసం ఒత్తిడి**

**-ప్రశ్నిస్తే తనపై, కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసు నమోదు చేసి వేదిస్తున్నారంటు ఆరోపణలు**

**-ఎస్ ఐ తీరుపై ఎస్పి కి పిర్యాదు చేసిన మహిళ- సీసీటీవీ ఫుటేజీ పరిశీలించాలని వినతి**

**మిర్యాలగూడ, జూలై 29, ( ప్రజాజ్యోతి ) ::**
సివిల్ కోర్టులో ఆస్తి వివాదం పెండింగ్లో ఉన్నప్పటికీ, మిర్యాలగూడ -2 టౌన్ ఎస్ఐ మేడబోయిన ఆంజనేయులు సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని తనను, తన కుటుంబ సభ్యులను బెదిరించి రాజీకి ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ దాసరాజు పద్మ నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆమె కుమారుడు దాసరాజు శ్యాంసుందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సివిల్ వివాదానికి సంబంధించి కోర్టులో కేసువిచారణలో ఉన్నప్పటికీ పోలీసులు ఒక పక్షానికి అనుకూలంగా వ్యవహరించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు . మిర్యాలగూడ పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 945లో ఉన్న భూమికి సంబంధించి తనకు, ప్రతివాదులకు మధ్య ఆస్తి వివాదం కొనసాగుతోందని, ఈ విషయంపై మిర్యాలగూడ సివిల్ కోర్టులో ఓ .ఎస్ . నెంబర్ .20/2026 కేసు ప్రస్తుతం విచారణలో ఉందని తెలిపారు. భూమి హక్కులు,యాజమాన్యం, స్వాధీనానికి సంబంధించిన అంశాలను సివిల్ కోర్టు పరిధిలోనేపరిష్కరించాల్సి ఉండగా, పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకున్నారని ఆరోపించారు. తన భూమిలోకి ఎలాంటి చట్టబద్ధమైన అనుమతి లేకుండా ప్రవేశించి, తనను మరియు కుటుంబ సభ్యులను తీవ్ర పదజాలంతో దూషిస్తూబెదిరింపులకు గురిచేసిఅవమానించారని వెల్లడించారు . అంతేకాకుండా రాజీకి ఒప్పించేందుకు ఒత్తిడి తెచ్చి, ఇదేమిటని ప్రశ్నించిన తమ పై కేసు నమోదు చేశారని



ఆరోపించారు. రాత్రివేళ తనను, కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి గంటల తరబడి నిలబెట్టి మానసిక వేదనకు, అవమానానికి గురిచేశారని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్పీని కోరినట్లు తెలిపారు . సివిల్ కోర్టులో కేసు పెండింగ్లో ఉన్న నేపథ్యంలో పోలీసుల జోక్యంపై విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై తగిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని ఎస్పీ శరత్చంద్ర పవార్ను కోరినట్లు వెల్లడించారు . కాగా ఈ విషయంపై టూటౌన్ సీఐ సోమ నరసయ్య మాట్లాడుతూ సదరు వ్యక్తులపై పలు పోలీస్ స్టేషన్లలో భూకబ్జా కేసులు నమోదు అయి ఉన్నాయని, ఇదంతా తప్పుడు ప్రచారం అని తెలిపారు.

## సంపూర్ణ ఓటర్ నమోదుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - ఆర్డీవో ఎస్. రమణారెడ్డి



మిర్యాలగూడ, జూలై 29, ( ప్రజాజ్యోతి ): ప్రత్యేక ఓటర్ సవరణ నమోదు(సర్ ) లక్ష్యం సాధించేందుకు ప్రతి ఒక్క రాజకీయ పార్టీ సహకరించాలని ఓటర్ నమోదు అధికారి, మిర్యాలగూడ ఆర్డిఓ ఎస్.రమణారెడ్డికోరారు. బుధవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో జరిగిన పలు రాజకీయ పార్టీల సమావేశంలో ఆయన మాట్లాడుతూఎస్ఐఆర్ చివరి దశకు చేరుకున్న దని,సంపూర్ణమయ్యేందుకు పార్టీలు పూర్తి సహకారమివ్వాలని కోరారు. ఆగష్టు 3న ఎస్ఐఆర్ నమోదుకు చివరి తేదీ అని ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ నేతలను కోరారు. అదేవిధంగా పోలింగ్ బూత్ల ఏర్పాటుపై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ వెంకటేష్, డిఎఓ జె. శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్లు పావని సరోజ, హేమలత, జవహర్ లాల్ , రాగ్యానాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర నాగునాయక్, పాతూరి శరత్,సిపిఎం నాయకుడు డి. మల్లేష్, బిజెపి నాయకులు కన్నతరెడ్డి అశోక్ రెడ్డి, నారాయణరెడ్డిలు పాల్గొన్నారు.

## గురుపూజలతో మారుమోగిన శ్రీ మాత మణికేశ్వరి ఆలయం



భూదాన్ పోచంపల్లి, జూలై 29 (ప్రజాజ్యోతి):గురుపౌర్ణమి సందర్భంగా భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్‌నగర్ పరిధిలో గల శ్రీ మాత మణికేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోచంపల్లి ఎంపీడీవో విజయ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. అలాగే మాట్లాడుతూ గురుపౌర్ణమి వేడుకలను విజయవంతం చేసిన భక్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.



## శ్రీ భక్తాంజనేయ స్వామి సన్నిధిలో గురుపౌర్ణమి వైభవం

భూదాన్ పోచంపల్లి, జూలై 29 (ప్రజాజ్యోతి): పట్టణంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో బుధవారం గురుపౌర్ణమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సాయిబాబా, దత్తాత్రేయ హారతితో కార్యక్రమాలు ప్రారంభమై, యజ్ఞం, లక్ష పుష్పార్చన, శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, నవగ్రహమూర్తులకు సహస్రనామార్చన, మహిళ భక్తులచే పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. అనంతరం నైవేద్య నివేదన చేసి, భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు బల్ల దుర్వాసులు, ఉపాధ్యక్షులు సకినాల నాగయ్య, ప్రధాన కార్యదర్శి జోగు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి వనం ఉభయాకర్, కోశాధికారి అంబటి భానుచందర్‌తో పాటు ధర్మకర్తలు, మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీతా మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు కీసర సంతోష్ రెడ్డి

మోతె, జూలై 29 (ప్రజా జ్యోతి): మోతె మండలంలోని అన్నారిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీత మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. అనంతరం మల్లయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మల్లయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## భద్రతే లక్ష్యం.. హైవే షాపులకు సీసీ కెమెరాలు

### - ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్



గరిడేపల్లి,జూలై 29(ప్రజా జ్యోతి): జాతీయ రహదారి వెంట ఉన్న ప్రతి వ్యాపార సంస్థలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గరిడేపల్లి ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ సూచించారు. గరిడేపల్లి మండల కేంద్రంలో ని జాతీయ రహదారిపై ఉన్న దుకాణాల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,వ్యాపార సంస్థల భద్రతతో పాటు ప్రజల రక్షణ దృష్ట్యా ప్రతి షాపులో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమ న్నారు.సీసీ కెమెరాలు నేరాల నివారణ లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, దొంగతనాలు,ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు నిందితులను వేగంగా గుర్తించి దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జాతీయ రహదారి పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత బలోపేతం చేయడం, దొంగతనా లు మరియు ఇతర నేరాలను అరికట్టడం లక్ష్యంగా పోలీసులు ఈ చర్యలకు శ్రీకారం చుట్టినట్లు ఎస్సై వివరించారు.హైవే వెంట ఉన్న ప్రతి వ్యాపారి సామాజిక బాధ్యతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. సమావేశానికి హాజరైన వ్యాపారులు పోలీసుల సూచనలను స్వాగతిస్తూ, తమ దుకాణాల్లో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### - మున్సిపల్ చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు



హాలియా,జూలై29(ప్రజా జ్యోతి): పవిత్రమైన గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హాలియా మున్సిపాలిటీలోని సాయిబాబా ఆలయం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది. ఈ పావన దినాన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి – దీప్తి దంపతులు కుటుంబ సమేతంగా ఆలయాన్ని సందర్శించి సాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న అనంతరం చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ ప్రజలందరికీ గురు పౌర్ణమి మహోత్సవ శుభాకాంక్షలుతెలిపారు. సాయిబాబా దివ్య ఆశీస్సులతో పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆలయ ధర్మకర్తలు చైర్మన్ దంపతులను శాలువాతో సత్కరించి,శ్రీవారితీర్థప్రసాదాలుఅందజేశారు. ఈఆధ్యాత్మికమహోత్సవంలోకౌన్సిలర్లుచిట్టిపోలుశ్రీదేవికరుణాసాగర్,బొంగరాల యేసురాజు,చెరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ సలహాదారు ఎడవెల్లి రంజిత్, ఆలయ ధర్మకర్తలు,పుర ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

## పారదర్శకంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి-అదనపు కలెక్టర్ బి.హరిసింగ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 29(ప్రజాజ్యోతి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో,తప్పిదాలకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.హరిసింగ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లాలో ఓటర్ల నమోదు,సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందన్నారు.షెడ్యూల్ ప్రకారం జూలై 24తో ముగియాల్సిన బీఎల్ఓల ఇంటింటి సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించేందుకు ఆగస్టు 3 వరకు గడువు పొడిగించినట్లు తెలిపారు.జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్యూమరేషన్ ప్రక్రియ 100 శాతం పూర్తైందని,సేకరించిన వివరాల డిజిటలైజేషన్ 98.77 శాతానికి చేరుకుందని వెల్లడించారు.ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండటం,మరణించిన వారి పేర్లు కొనసాగడం వంటి లోపాలు లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ప్రతి బీఎల్ఓ ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను ధ్రువీకరించాలని సూచించారు.2026 జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకునే యువతీ యువకులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా రాజకీయ పార్టీలు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ కోరారు.అలాగే ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించి,ఓటర్ల జాబితా ప్రక్షాళనలో అధికారులకు సహకరించాలని సూచించారు.సమీక్షలో కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై కూడా చర్చించారు.ఒక పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ల సంఖ్య 1,200 దాటితే కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపే అంశంపై చర్చించినట్లు తెలిపారు.జిల్లాలోని ప్రతి ఓటరు తమ పేరు,వివరాలను ఓటర్ల జాబితాలో సరిచూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డీఆర్ఓ ప్రేమ్‌రాజ్,కాంగ్రెస్ పార్టీ నుంచి సీహెచ్ రాజేశ్వరరావు,బీజేపీ నుంచి చల్లమల్ల నరసింహ,ఎండి హబీబ్, బీఎస్పీ నుంచి ఎం. స్టాలిన్, బీఆర్ఎస్ నుంచి ఎస్. సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, సీపీఎం నుంచి కోట గోపి, వైఎస్సార్‌సీపీ నుంచి బి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి రాణించినప్పుడే విద్యా వ్యవస్థకు సార్థకత

## సూర్యాపేటను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలి -సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 29 (ప్రజాజ్యోతి):** ప్రతి విద్యార్థి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే విద్యా వ్యవస్థ లక్ష్యం నెరవేరుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పేర్కొన్నారు.సూర్యాపేట జిల్లాను విద్యారంగంలో మరింత ఉన్నత స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లు,కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల సమగ్ర వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా శిక్షణ తీరును పరిశీలించిన ఆయన,ఉపాధ్యాయుల బోధనా విధానాలు, విద్యా ప్రమాణాలపై పలు సూచనలు చేశారు.2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి **పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (పి జి ఐ)** లో సూర్యాపేట జిల్లా ప్రచేష్ట--1 విభాగంలో స్థానం సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ,విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులను అభినందించారు.**పాత బోధనా విధానాలకు స్వస్తి:**ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బోధన సాగాలని కలెక్టర్ సూచించారు.పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా కృత్యాధార బోధన,ప్రయోగాలు,ప్రాజెక్టులు,గ్రూప్ డిస్కషన్ల ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించాలని చెప్పారు.పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌ను సమర్థవంతంగా వినియోగించి సాంకేతికత ఆధారిత బోధనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.**"తోటలో అన్ని పూలూ వికసించాలి":**ఒక తోటలో కొన్ని మొక్కలు మాత్రమే పూలిస్తే ఆ తోటకు అందం ఉండదని,అన్ని మొక్కలు వికసించినప్పుడే ఆ తోట శోభిస్తుందని కలెక్టర్ ఉదాహరణగా చెప్పారు.అదే విధంగా తరగతి గదిలో కొద్దిమంది విద్యార్థులు మాత్రమే కాకుండా ప్రతి విద్యార్థి రాణించి ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థి ప్రతిభను వెలికితీసి సర్వతోముఖ అభివృద్ధి సాధించేలా విద్యా బోధన ఉండాలని,సూర్యాపేట జిల్లాను విద్యారంగంలో మరింత ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కే.అశోక్,సెక్టోరియల్ అధికారులు హరికృష్ణ,రేణుక,సెంటర్ ఇన్‌చార్జి నాగరాణి,జిల్లా రిసోర్స్ పర్సన్లు శ్రీహరి శ్రవణ్,సత్యనారాయణ రెడ్డి,యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి



**నిడమనూరు,జూలై 29(ప్రజాజ్యోతి):** పాత తాలూకా కేంద్రమైన నిడమనూరు మాజీ సర్పంచ్ మేరెడ్డి వెంకట రెడ్డి వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేరెడ్డి వెంకట్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి ఆశయాలను సాధిస్తామని నిడమనూరు అభివృద్ధికి పాటు పడతామని నాయకులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ శేషారాజు దాసు, కల్లు పురుషోత్తం రెడ్డి, మేరెడ్డి నోబుల్ రెడ్డి, ఆల్లుబెల్లి వెంకట రెడ్డి, ఇస్తార్ రెడ్డి, బుసిరెడ్డి కరుణాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు కొంపల్లి పరమేశ్, గోగుల శంకర్, గుండు రాజు, బొజ్జ యేసు, బత్తుల కోటి ప్రసాద్, కమ్మాల గిరి, కుంచం బాలు, పగుళ్ళ మహేష్, బొజ్జ పుల్లయ్య, బొజ్జ శంకర్, సుంకర బోయిన కరుణాకర్, భార్గవ్, శివ, లక్ష్మీనారాయణ, బాలకోటి రెడ్డి, కోడి సైదయ్య, గుండు నరసింహ పాల్గొన్నారు.

# సాగు చిక్కులకు శాస్త్రీయ పరిష్కారం



**హాలియా,జూలై29(ప్రజా జ్యోతి):** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా తెలుసుకుని,వారికి మేలైన శాస్త్రీయ సాగు సలహాలు అందించడమే ధ్యేయంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గ్రామాంతర అధ్యయనంలో భాగస్వాములయ్యారు.పాలెం వ్యవసాయ కళాశాలకు చెందిన రూరల్ అగ్రికల్చరల్ ఎక్స్పీరియన్స్ ప్రోగ్రాం విద్యార్థులు బుధవారం పాలెం గ్రామంలో విస్తృతంగా పర్యటించి,స్థానిక నైసర్గిక వనరులు,సాగు విధానాలు జల వనరుల లభ్యతపై లోతైన పరిశీలన జరిపారు. గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ఇందుకు పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ ప్రక్రియ ఎంతగానో దోహదపడుతుందని విద్యార్థులు స్థానికులకు వివరించారు.నేరుగా పొలాల వద్దకే వెళ్లి అన్నదాతలతో మమేకమై వారి సమస్యలు, సూచనలను నిశితంగా నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏవో వెంకన్న,గ్రామ సర్పంచ్ జె. హరిబాబు,ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం లో పాల్గొన్న కీసర సంతోష్ రెడ్డి



**మోతె జూలై 29 ( ప్రజా జ్యోతి ):** మోతె మండలం సర్వారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు నూల నారాయణ కుమారుడు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బాలలను ఆశీర్వదించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేకల కృష్ణ, బాలాజీ, మిక్కిలినేని రాము, లక్ష్మీ నరసింహ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అనారోగ్య బాధితుడికి రూ.3 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత



**భూదాన్ పోచంపల్లి, జూలై 29 (ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ 4వ వార్డుకు చెందిన మధిర పరమేష్ అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రూ.3 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశంకు మధిర పరమేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వారి సహకారం తమ కుటుంబానికి ఎంతో అండగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ్‌ముఖిలో ఘనంగా గురువులను సత్కరించిన విద్యార్థులు



**భూదాన్ పోచంపల్లి, జూలై 29 (ప్రజాజ్యోతి):**
ఆషాఢ మాస పౌర్ణమి సందర్భంగా నిర్వహించే గురుపౌర్ణమి వేడుకలను మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే మలక్‌పేట్--కార్వాన్ బాలుర పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వ్యాస మహర్షి జన్మతిథిని పురస్కరించుకుని విద్యార్థులు తమ గురువులను ఘనంగా సత్కరించి, వారి ఆశీస్సులు పొందారు. అలాగే బాధ్యతాయుతమైన పౌరులుగా మెలుగుతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్వేత మాట్లాడుతూ గురువుల పట్ల గౌరవం, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య ప్రతి విద్యార్థి జీవితానికి పునాది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయక ప్రిన్సిపాల్ రవిశేఖర్, డిప్యూటీ వార్డెన్ శ్రీమతి జ్యోత్స్న ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన సురక్షిత సమాజానికి మార్గం

**- ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్**




**గరిడేపల్లి,జూలై 29(ప్రజా జ్యోతి):**
చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండటం ద్వారా నేరాలను అరికట్టి సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో 'పోలీస్ ప్రజా భరోసా'అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.మహిళలు, బాలికల రక్షణ కోసం 'పోలీస్ అక్క' సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను గుర్తుతెలియని వ్యక్తులకు ఇవ్వవద్దని హెచ్చరించారు. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలన, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు బొత్తలపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

**దామరచర్ల, జులై 29,( ప్రజాజ్యోతి ):**



దామరచర్ల మండల పరిధిలోని బొత్తలపాలెం విద్యుత్ ఫీడర్ పరిధిలో ఈనెల 30 ( గురువారం ) విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ శాఖ అధికారి అబ్దుల్ హబీబ్ బుధవారం తెలిపారు. విరిగిపోయిన కరెంటు స్తంభాలను మార్పిడి చేసే పనులు చేపట్టనున్నందువలన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు. ఈ అంతరాయానికి బొత్తుల పాలెం ఫీడర్ పరిధిలోని గృహ, వాణిజ్య,వ్యవసాయ, పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ ఆదాయం రూ.13.17 లక్షలు

**మఠంపల్లి జూలై 29 (ప్రజా జ్యోతి):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం, మట్టపల్లిలో బుధవారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.దేవాదాయ శాఖ నల్లగొండ సహాయ కమిషనర్ కె.భాస్కర్ పర్యవేక్షణలో, దేవస్థాన అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్,కార్యనిర్వహణాధికారి టి.వెంకటచలపతి సమక్షంలో హుండీ లెక్కింపు చేపట్టారు.ఈ సందర్భంగా 11-05-2026 నుంచి 29-07-2026 వరకు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా నగదు రూ.12,40,040, ఇతర రూపంలో రూ.77,920 లభించగా, మొత్తం హుండీ ఆదాయం రూ.13,17,920గా నమోదైంది.హుండీ లెక్కింపులో శ్రీ సాయి సేవా సంఘానికి చెందిన 60 మంది సభ్యులతో పాటు దేవస్థాన



అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొని లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు స్వామివారిపై భక్తులు చూపుతున్న విశేష భక్తి, విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గౌతమి పాఠశాలలో 'పోలీస్ అక్క' అవగాహన కార్యక్రమం

**-సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి-వేధింపులు ఎదురైతే వెంటనే 'షీ టీం' లేదా పోలీసులను సంప్రదించాలి-మహిళలు బాలికల రక్షణకు తెలంగాణ పోలీసుల ప్రత్యేక ప్రాధాన్యత**

**- అడిషనల్ ఎస్పీ రమేష్**



**నల్లగొండ జులై 29,(ప్రజా జ్యోతి ):**
మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్ అన్నారు. షీ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'పోలీస్ అక్క' కార్యక్రమంలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలోని గౌతమి ఇంగ్లీష్ స్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సోషల్ మీడియా వేధింపులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. వేధింపులకు గురైతే వెంటనే షీ టీం లేదా పోలీసులను సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, భరోసా కేంద్రం ఎస్సై అమ్రీన్, రూరల్ ఎస్సై శివకుమార్, షీ టీం అధికారులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం తోపాటు, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**


**మిర్యాలగూడ, జులై 29,( ప్రజాజ్యోతి ):**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని,పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామిక వేత్తలతో పాటు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని.మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు.బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎన్ఎస్పి క్యాంప్ నందు రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్, సామాజిక వేత్త కస్తూరి ప్రభాకర్ తల్లి కస్తూరి రాములమ్మ స్మృత్యంర్థం ఏర్పాటుచేసిన స్మృతి భోజనం కార్యక్రమాన్ని ప్రారంభించి,విద్యార్థులకు వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశ్రాంత ఉపాధ్యాయుడైనప్పటికీ ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తూనే,మరో గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టి పుస్తక పఠనం చేయాలని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు, వేలాదిగా పుస్తకాలు పంపిణీ చేస్తున్న కస్తూరి ప్రభాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభాకర్ స్ఫూర్తిగా మరిన్ని స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, సామాజిక సేవ పట్ల




ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, ప్రముఖ వైద్యులు జాడి రాజు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు కందుకూరి సుదర్శన్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాష్య, ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి,లక్ష్మీనారాయణ,జానయ్య,ఇందిరా,వెంకటలక్ష్మి,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల వైద్య సేవలో మైలురాయి సాధించిన జ్యోతి హాస్పిటల్

**-విజయవంతంగా తొలి ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ**
**-ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా క్లిష్టమైన శస్త్రచికిత్స**
**-స్థానికంగానే అందుబాటులో అత్యాధునిక గుండె వైద్యం**



**మిర్యాలగూడ, జూన్ 29,(ప్రజాజ్యోతి):** గుండె ఆపరేషన్ అంటేనే జనాలకు పరేషాన్...లక్షలతో కూడిన వ్యవహారం... అయినా ప్రాణాలు నిలుస్తాయో లేదో అని పేషెంట్ తోపాటు, మొత్తం కుటుంబం ఆందోళన తో బిక్కు బిక్కు మంటూ గుండెల్లో గుబులుతో ఎదురు చూసే పరిస్థితి.ఇలాంటి పరిస్థితి ని అధిగమించి..మిర్యాలగూడ వైద్యరంగ చరిత్రలో జ్యోతి హాస్పిటల్ మరో అరుదైన ఘట్టాన్ని నమోదు చేసింది. మూడు దశాబ్దాలుగా ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందిస్తూ విశ్వాసాన్నిసంపాదించిన ఈ ఆసుపత్రిలో తొలిసారిగా అత్యంత క్లిష్టమైన ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు.దీంతో ఇప్పటివరకు ఇలాంటి చికిత్స కోసం హైదరాబాద్, విజయవాడ వంటి మహానగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుంచి మిర్యాలగూడ, పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపశమనం లభించింది.ఈసందర్భంగా జ్యోతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సర్జన్ డాక్టర్ ముప్పా రామారావుమాట్లాడుతూ ఇటీవల దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన 61 ఏళ్ల మహిళ తీవ్ర గుండెనొప్పితో ఆసుపత్రిలో చేరగా, వైద్య పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్తనాళాల్లో తీవ్రమైన బ్లాకులు ఉన్నట్లు మా డాక్టర్స్ గుర్తించార న్నారు. వెంటనే శస్త్రచికిత్స అవస రమని నిర్ణయించి వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా తెలియజేసిన వైద్యులు జూలై 20న, కార్డియో థొరాసిక్ సర్జరీ (సీటీవీఎస్) విభాగం ఆధ్వర్యంలో ఓపెన్ హార్ట్ బైపాస్ సర్జరీ నిర్వహించామన్నారు . శస్త్రచికిత్స విజయ వంతం కావడంతో రోగి వేగంగా కోలుకుని ఐదో రోజే డిశ్చార్జ్ చేయడం మరొక అద్భుతం అని డాక్టర్స్ ను ప్రశంశలతో కొనియాడారు.ఈ ఖరీదైన చికిత్సను రోగి కి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించడం మరో విశేషంగా నిలిచిందన్నారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కూడా అత్యాధునిక గుండె వైద్యం ను తమ జ్యోతి ఆసుపత్రి ద్వారా అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఈ సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు.ఈ శస్త్రచికిత్స కోసం అత్యాధునిక హార్ట్-లంగ్ మెషిన్, హీటర్-కూలర్ సిస్టమ్, మైక్రో కార్డియాక్ ఇన్‌స్ట్రుమెంట్స్ వినియోగించారు. దాదాపు 25 మందికి పైగా వైద్యులు, అనస్థీషియానిపుణులు, నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్లు సమన్వయంతో పనిచేసి ఈ క్లిష్ట ఆపరేషన్‌ను విజయవంతం చేశారు.శస్త్రచికిత్సలో సీనియర్ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ రమేష్, కార్డియాలజిస్ట్ డాక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, కార్డియాక్ అనస్థీషియా, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ లావణ్య కడిమి, డాక్టర్ కృష్ణ చక్ర, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముప్పా రామారావు, కో-ఫౌండర్ డాక్టర్ జీవన జ్యోతి, డాక్టర్ ముప్పా శ్రీహర్షతో పాటు కార్డియాక్ స్టాఫ్, ఆరోగ్య మిత్రలు, సపోర్ట్ సిబ్బంది కీలక పాత్ర పోషించారన్నారు .మిర్యాలగూడతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అత్యాధునిక గుండె వైద్యసేవలను అందించాలన్న సంకల్పంతోనే ఈ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.ప్రజల విశ్వాసం, సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను విస్తరించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వన్యప్రాణుల సంరక్షణ మనందరి బాధ్యత

**- అటవీ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ - జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన అటవీశాఖ అధికారి రాజశేఖర్**



**నల్లగొండ,జూలై29(ప్రజా జ్యోతి):** అడవికి కిరీటం వంటి పులులను సంరక్షించుకోవడం కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని,భావితరాల మనుగడకు ప్రతి ఒక్కరూ భుజానికెత్తాల్సిన సామూహిక సామాజిక బాధ్యతని నల్గొండ జిల్లా అటవీ శాఖాధికారి ఎస్.రాజశేఖర్ స్పష్టం చేశారు.బుధవారం ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా నల్గొండ రేంజ్ పరిధిలోని గొల్లగూడ రిజర్వ్ ఫారెస్ట్ బ్లాక్ వద్ద వన్యప్రాణుల పరిరక్షణ,అటవీ జీవవైవిధ్యంపై ప్రజల్లో చైతన్యాన్ని రగల్చే లక్ష్యంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన బైక్ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ అవగాహన యాత్రలో అటవీ శాఖకు చెందిన ఎగ్జిక్యూటివ్, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొని వన్యప్రాణి సంరక్షణ నినాదాలతో హోరెత్తించారు. అంతరించిపోతున్న పులుల సంతతిని కాపాడుకోవడం ద్వారానే అటవీ పర్యావరణ వ్యవస్థ సమతుల్యంగా ఉంటుందని,ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన జీవవైవిధ్యాన్ని, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా అధికారులు పౌరులకు సవివరంగా చాటిచెప్పారు.కంటికి రెప్పలా వన్యప్రాణులను కాపాడుకుంటూ ప్రకృతి పట్ల బాధ్యతాయుతంగా మసలుకోవాలని ప్రజలకు సూచించారు.

# తెల్ల బెల్లం మాటున నల్లబెల్లం దందా

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**

**పగలు తెల్ల బెల్లం దిగుమతి రాత్రి నల్ల బెల్లం సరఫరా**



**మోతె జూలై 29( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో అడ్డు అదుపులేకుండా తెల్ల బెల్లం మాటున నల్ల బెల్లం అక్రమ దందా చేస్తున్న వ్యాపారి .అబ్కారి పోలీసు అధికారులు కనుసందనలో ఇష్టా రీతిగా లారీలకొద్దీనల్ల బెల్లం దిగుమతి చేస్తున్న వ్యాపారి.పట్ట పగలే లారీల కొద్దీ బెల్లం బహటంగా వ్యాపారి ఇంట్లో దించుతుండగా గ్రామంలో కొందరు లారీ లోడు తొ ఉన్న బెల్లం ను దించడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో రాత్రి వేళలో చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన నాటు సారా వ్యాపారులకు నల్ల బెల్లం తరలిస్తుండగా పట్టుకున్న అబ్కారి శాఖ సిబ్బంది .పట్టుకున్న బెల్లం మాయం కావడంతో బెల్లం పట్టుకున్న పోలీసు కానిస్టేబుల్ మధ్య వర్తిగా ఉన్న వ్యక్తి కి ముప్పై వేల రూపాయలు ముట్టజెప్పడం తొ చిలికి చిలికి గాలి వానగా మారిన తీరుకు కానిస్టేబుల్ జీవితం బలి మండలంలో సంబంధిత అధికారుల వైఖరి చాలా వింతగా కనిపిస్తోంది. చీటికీ మాటికీ సారా విక్రయదారులపైనే అధికారులు చర్యలు తీసుకుంటున్నారే తప్పా సారా తయారీకి ప్రధాన కారణమైన బెల్లం వ్యాపారులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ముందుగా బెల్లం వ్యాపారులపై గట్టి నిఘా పెడితే మండలంలో గుడుంబా తయారీని చాలా వరకు అరికట్టవచ్చని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నల్ల బెల్లం రవాణాపై పోలీస్, ఎక్సైజ్ అధికారుల నిఘా ఉండేది. బెల్లాన్ని సారా తయారీకి వినియోగించడంతో గుట్టుచప్పుడు కాకుండా తెల్ల బెల్లం వ్యాపారం మాటున నల్ల బెల్లం వ్యాపారం సాగుతోంది. నల్ల బెల్లంతోపాటు తెల్ల బెల్లం, కూడా సరఫరా చేస్తూ. రాత్రి వేళలలో ఆయా గ్రామాలకు నల్ల బెల్లం విక్రయిస్తున్నారు అక్రమ బెల్లం దందా వ్యాపారులు నల్లబెల్లం కంటే తెల్ల బెల్లం, చక్కెర తక్కువ ధరకు లభించడం, ఆపై తెల్లబెల్లం, చక్కెర రవాణాకు ఎటువంటి ఇబ్బందులు లేకపోవడంతో తెల్ల బెల్లం విక్రయాలకు అనుమతులు తెచ్చుకొని గుట్టు చప్పుడు తెలియకుండా నల్ల బెల్లం విక్రయిస్తున్నారు. అటు సారా వ్యాపారులు, ఇటు బెల్లం వ్యాపారులకు నల్ల బెల్లం అక్రమ వ్యాపారాన్ని ధీమాగా చేసుకోవడానికి కలిసి వస్తున్నాయి. తెల్ల బెల్లం సరఫరా అనుమతులు. మోతె ఎక్సైజ్ ఎస్సై సురేందర్ వివరణ: మోతె మండల వ్యాప్తంగా ఎక్కడైనా నల్ల బెల్లం కొన్న అమ్మిన సరఫరా చేసిన వ్యక్తుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గురుపూర్ణిమ సందర్భంగా సాయి బాబాకు ప్రత్యేక పూజలు



**నార్కట్ పల్లి, జూలై 29 ( ప్రజా జ్యోతి):** ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న దేవాలయంలో గురుపూర్ణిమ సందర్భంగా సాయి బాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు శివాలయం ప్రధాన పూజారి నిడిగొండ భగవాన్ శర్మ ధర్మపత్ని కళ్యాణి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయంసాయి బాబాకు పంచామృతాలతో అభిషేకం చేసి, సప్త హారతులతో పూజలు నిర్వహించారు. అనంతరం బాబాకు వివిధ రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. నైవేద్యంమరియు అన్నదాన కార్యక్రమానికి దాతలు శ్రీదేవరశెట్టి నారాయణ ధర్మపత్ని రుక్మిణి దంపతులు భక్తులకు ఏర్పాటు చేశారు. శివాలయం ఛైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ మంగమ్మ,ధర్మకర్తలు ,శ్రీమతి జెరిపోతుల పద్మ, శ్రీమతి వేముల మాధవి, శ్రీ గరదాసు వెంకటేశ్వర్లు కవిత, మీనా, మేడి సైదులు, నల్గొండ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో 'గురు' స్థానం అత్యున్నతమైనది

## సాయి బోధనలు అనుసరనీయం - గురుపౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ, జులై 29,( ప్రజాజ్యోతి ):**
సమాజంలో గురువుకున్న స్థానం ప్రత్యేకమైనదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. బుధవారం పట్టణం లోని హనుమాన్ పేటలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. గురు పౌర్ణమి శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణమంతా సాయి నామస్మరణతోఆధ్యాత్మికశోభనుసంతరించుకుంది. ఉదయాన్నేబాబావారికికాకడహారతితోపూజలుప్రారంభించి,మూలవిగ్రహానికిక్షీరాభిషేకం,పంచామృతాభిషేకం,సహస్రనామార్చన మరియు మహా మంగళహారతి తదితర ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు గోవింద్ పాండే మరియు శ్రీ శైలేందర్ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయాన్ని వర్ణరంజిత పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. దర్శనానికి విచ్చేసిన భక్తులందరికీ తీర్థప్రసాద వితరణతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి నవీన్ ముఖ్య అతిథు లుగా పాల్గొని సాయి బాబా వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేనిశాలువాలతో సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ "సమాజంలో గురువు స్థానంఅత్యున్నతమైనదని, షిరిడీ సాయిబాబా బోధించిన 'శ్రద్ధ - సబురి' మరియు మానవసేవే మాధవసేవ అనే మార్గంలో ప్రతి ఒక్కరూనడవాలన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు మంచుకొండ వెంకటేశ్వర్లు, నాగరత్నం, అధ్యక్ష కార్యదర్శులు గౌరు దయాకర్, నీలా పాపారావు, గౌరు సతీష్, కాతోజు బాల బ్రహ్మాచారి, గంధం సైదులు, సాంబశివరావు, శ్రీనివాస్, పద్మ , కౌన్సిలర్ పద్మ కోటేశ్వరరావు, పెండ్యాల పద్మ, కటకం నాగరాజు, కీర్తి అశోక్, చంద్రారెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# బిల్లును వ్యతిరేకించిను ఇండియా కూటమి తీరు సిగ్గుచేటు

## బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి



**రామన్నపేట, జులై 29 (ప్రజా జ్యోతి):**
పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కఠినమైన యాంటీ పేపర్ లీక్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ మరియు ఇండియా కూటమి తీరు సిగ్గుచేటని బీజేపీ మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి విమర్శించారు. బుధవారం నాడు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్‌పై రోడ్లపై నిరసనలు చేసిన ఇండియా కూటమి ఎంపీలు, పేపర్ లీక్ మాఫియాను 10 ఏళ్ల పాటు జైల్లో పెట్టే చట్టానికి పార్లమెంట్‌లో 'వద్దు' అని చెప్పడం విద్యార్థుల భవిష్యత్తుతోఆటలాడడమే అన్నారు. క్వశ్చన్ పేపర్ లీక్‌ను చివరకు ఒక క్రిమినల్ నేరంగా గుర్తించిన చారిత్రాత్మక బిల్లు ఇదని అన్నారు. పేపర్ లీక్‌లపై చర్చ కావాలని డిమాండ్ చేసి, ప్రభుత్వం కఠిన చట్టం తెస్తే దానినేఅడ్డుకుంటున్నారని, ఇది సెలెక్టివ్ రాజకీయమని విమర్శించారు. పంజాబ్, కర్ణాటక, తెలంగాణలో జరిగిన పేపర్ లీక్‌లపై వీరు మాట్లాడరని, కేవలం బీజేపీపై బురద చల్లడమే వీరి పనని ఆరోపించారు. పేపర్ లీక్‌లతో సంవత్సరాల సమయం కోల్పోయిన ప్రతి విద్యార్థి వీరి నాటకాలను గమనిస్తున్నారని, దేశ ప్రజలందరూ ఈ బిల్లును స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి జాతి వ్యతిరేక చర్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని స్పష్టం చేశారు.

# తెరుచుకోని మీసేవా... అల్లాడుతున్న ప్రజలు

## - ఎండలో చంటి పిల్లలు వృద్ధుల నరకయాతన

## - సమయం ముంచుకొస్తోంది.. మీసేవా తాళం తెరుచుకోదు



**హాలియా,జూలై29(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం గడువు సమీపిస్తుండడంతో ఒకవైపు ప్రజలు ఉరుకులు పరుగులతో కేంద్రాలకు చేరుకుంటుంటే,మరోవైపు నిర్వాహకుల బాధ్యతారహిత్యం వారి సహనానికి పరీక్ష పెడుతోంది. అనుముల మండలం హాలియా లోని తహసిల్దార్ (ఎం.ఆర్.ఓ) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న మీ సేవా కేంద్రం సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు ఈనెల 30వ తేదీ ఆఖరి గడువుగా నిర్ణయించడంతో ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయించుకోవడానికి ఉదయాన్నే మహిళలు,చంటి పిల్లలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాలియా మీసేవా కేంద్రానికి చేరుకున్నారు. అయితే పని వేళలు ప్రారంభమైన కేంద్రం తలుపులు తెరుచుకోకపోవడంతోప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. **వేళలు దాటిన తెరుచుకొని తలుపులు:**పనివేళలు ప్రారంభమై 11:30 గంటలు గడుస్తున్నా మీసేవా కేంద్రం తలుపులు తెరచుకోలేదు. మహిళలు,చంటి పిల్లలు, వృద్ధులతో కలిసి ఎండలోనే నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడింది. గడువు సమీపిస్తున్న వేళ నిర్వాహకుల బాధ్యతారాహిత్యం జాప్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **ఉన్నతా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి:**అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే మీసేవా కేంద్రాల నిర్వహణ అధ్వానంగా తయారైందని స్థానికులు తీవ్రంగా మండి పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకొని కేంద్రాన్ని నిర్దేశిత వేళల్లో నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఈ కేవైసీ నమోదు సజావుగా సాగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# జ్ఞానాన్ని పెంపొందించే దిశగా మన కర్మలు ఉండాలి: ప్రముఖ ప్రొఫెసర్ అలోని

## -వైభవంగా ధర్మచక్ర ప్రవర్తన వేడుకలు-విద్య సమ్యక్ దిశగా సాగితేనే సమాజ నిర్మాణం

## -బుద్ధవనంలో నేత్రపర్వంగా ధర్మచక్ర ప్రవర్తన దినోత్సవం



**నిడమానూరు,జులై 29( ప్రజా జ్యోతి):**
నాగార్జునసాగర్‌లోని బుద్ధవనంలో బుధవారం ధర్మ చక్ర ప్రవర్తన దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు,బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఢిల్లీకి చెందిన ప్రముఖ ప్రొఫెసర్ అలోని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం చేసే ప్రతి కర్మ జ్ఞానాన్ని పెంపొందించే దిశగా ఉండాలని,అప్పుడే వికసిత్ భారత్ సాధ్యమవుతుందని అన్నారుసమాజాన్ని జ్ఞానం వైపు నడిపించే ఈ సందేశాన్ని గౌతమ బుద్ధుడు 2500 సంవత్సరాల క్రితమే బోధించారని గుర్తుచేశారు. విద్య సరైన దిశలో సాగినప్పుడే సమ్యక్ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రొఫెసర్ అలోని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తర్వాత ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా బుద్ధుని జీవిత చరిత్రను,శాంతి సందేశాన్ని ఒకేచోట అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు .వైశాఖ పున్నమి రోజే సిద్దార్థుని జననం,మహాభినిష్క్రమణ, మహాపరినిర్వాణం జరగడం విశేషమని,జ్ఞానసిద్ధి పొందినంతరం బుద్ధుడు తన పూర్వ శిష్యులకు సారనాథ్‌లో మొదటి ధర్మ చక్ర ప్రవచనం చేశారని తెలిపారు. సారనాథ్‌ను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా గుర్తించడం గర్వకారణమన్నారు. పాలకులు ఎప్పుడూ ధర్మ పాలన చేయాలని, దానికి చక్రవర్తి అశోకుడే నిజమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా బుద్ధ చరిత వనంలోని బుద్ధ పాదాల వద్ద అతిథులు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించి,మహాబోధి బుద్ధ విహార బౌద్ధ భిక్షువులచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,ఈ సందర్భంగా భిక్షువులకు ప్రత్యేక చీవరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ధర్మ చక్ర ప్రవర్తన విశిష్టతను,బుద్ధుని అష్టాంగ మార్గాన్ని క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర,ఆర్ట్స్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాం సుందర్ రావు,డి.ఇ.శ్రీనివాస్ రెడ్డి,సాగర్ డ్యామ్ భద్రతా అధికారి శ్రీనివాసరావు,ఏఎస్ఐపుల్లయ్య,వెటర్నరీడాక్టర్‌కేశవ్‌అజ్మీర,బీసీగురుకులపాఠశాలవిద్యార్థులు,బౌద్ధాభిమానులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# శివన్న గూడెం ముంపు బాధితుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం

**- జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్- ఇందిరమ్మ గృహ సదుపాయం అందించాలన్న నిర్వాసితులు**

**- శివన్న గూడెం బాధితులకు అన్ని వసతుల కల్పనకు అధికారుల కసరత్తు**





నల్లగొండ,జూలై29(ప్రజా జ్యోతి): శివన్నగూడెం రిజర్వాయర్ నిర్మాణం వల్ల ముంపునకు గురైన నర్సిరెడ్డిగూడెం బాధితులకు ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ హామీ ఇచ్చారు.బుధవారం మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం రిజర్వాయర్ సమీపంలో ముంపు బాధితులు సొంతంగా నిర్మించుకున్న గృహాలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు వివరాలు వెల్లడిస్తూ,రిజర్వాయర్ ముంపు వల్ల మొత్తం 287 కుటుంబాలు నిర్వాసితులయ్యాయని తెలిపారు.ప్రభుత్వం చింతపల్లి వద్ద ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ,స్థలాల నంబర్ల కేటాయింపు,భౌతిక అప్పగింతలో ఆలస్యం కావడంతో 54 మంది బాధితులు శివన్నగూడెం వద్ద ఒక ప్రైవేట్ వెంచర్లో సొంత నిధులతో ఇళ్లు నిర్మించుకున్నారని కలెక్టర్‌కు వివరించారు.బాధితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తూ,ప్రైవేట్ వెంచర్లో ఇళ్లు నిర్మించుకున్న తమకు ఇందిరమ్మ గృహాల' పథకం కింద ఇచ్చే రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు.అలాగే,ఆర్ అండ్ ఆర్ (పునరావాసం) సమస్యలను పరిష్కరించాలని,స్థలాలకు సంబంధించి కోర్టులో ఉన్న భూవివాదాన్ని త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా తమ గృహ సముదాయంలో అంతర్గత రోడ్లు,పబ్లిక్ టాయిలెట్లు,రవాణా కోసం బస్సు సౌకర్యంతో పాటు దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు.ఇంకా 32 మందికి చింతపల్లి వద్ద రావాల్సిన ప్రభుత్వ ప్లాట్లను త్వరగా మంజూరు చేయాలని విన్నవించారు.బాధితుల సమస్యలన్నింటినీ ఓపికగా విన్న జిల్లా కలెక్టర్ స్పందిస్తూ... శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు జరిగిన పరిహారం చెల్లింపులు, ఇంకా ఇవ్వాల్సిన నిధుల వివరాలను త్వరితగతిన సేకరిస్తామని తెలిపారు.ఇటీవలే వచ్చిన కోర్టు ఉత్తర్వుల ప్రకారం వివాదాస్పద భూమికి సంబంధించిన అవార్డును 10 నుండి 15 రోజుల్లో పూర్తి చేసి, మిగిలిన బాధితులకు ప్లాట్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిర్వాసితుల సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డీఓ శ్రీదేవి,శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ యాదగిరి,వివిధ శాఖల మండల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం

**- నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాచర్ల సంతోష్ కుమార్**

**- ఆలయాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడి**

**- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**



చౌటుప్పల్, జూలై 29 (ప్రజా జ్యోతి) : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. దేవస్థాన నూతన చైర్మన్‌గా ఎంపికైన మాచర్ల సంతోష్ కుమార్ తోపాటు పాలకమండలి సభ్యులు ఆలయ ప్రాంగణంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎండోమెంట్ అధికారి వెంకటలక్ష్మి చైర్మన్ మాచర్ల సంతోష్ కుమార్‌తో పాటు పాలకమండలి సభ్యులుగా గుర్రం సత్తిరెడ్డి, భీమనపల్లి సుదర్శన్, వద్దేపల్లి లలిత, ఎర్రగుంట సర్వయ్య, ఆలయ పూజారి వర్కల సత్యనారాయణలతో ప్రమాణ స్వీకారం చేయించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకమండలి సభ్యులను ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం నూతన చైర్మన్ మాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. స్వామివారి కృపతో తనకు ఈ అవకాశం దక్కిందని తెలిపారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని నూతన ఆలయంగా నిర్మించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు మరియు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## గురు పౌర్ణమి సందర్భంగా

# శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం

రామన్నపేట జూలై 29



( ప్రజా జ్యోతి): రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు స్వామివారి కళ్యాణం పురస్కరించుకొని ఆలయ పూజారి ఎం శ్రీనివాసచార్యులు శ్రీదేవి మాట్లాడుతూ మన ఆలయంలో కొలువై ఉన్నశ్రీ భూ లీల సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కళ్యాణం ప్రతి నెల పౌర్ణమి రోజున నిర్వహించుకుంటున్నామని ఈ కళ్యాణాన్ని మాన కళ్యాణమని మొక్కుబడి కళ్యాణమని పిలుచుకుం టామని భక్తుల సాహసకారాలతోని ఎంతో ఘనంగావైభవంగా కన్నులపండుగ ప్రతికార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లవణం ఉపేంద్ర జానకి, వైస్ చైర్మన్ కొంపెల్లి సుమలత సురేష్ జెల్ల వెంకటేష్, కొత్త మాసు మధుసూదన్ శోభ, మిరియాల వెంకటయ్య కవిత, మిరియాల రమేష్ జయమ్మ, సోమ నరసింహ చారి విజయ, కామిశెట్టి రాధా కిషన్ రాణి, లవణం నరేంద్ర పావని, గోగి కార్ సైదులు మౌనిక, సంగం భాగ్యలక్ష్మి, ఆమంచి ధనలక్ష్మి,సంగం లావణ్య, పిట్టల ధనలక్ష్మి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు శివరామ ఆలక్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు

**పూజల్లో పాల్గొన్న సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు**



మునుగోడు జూలై 29 : (ప్రజా జ్యోతి ): శ్రీ శ్రీ శివరామ ఆలయ క్షేత్రంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా హించారు..అమ్మవారు ప్రత్యేక అలంకరణ చేశారు. శాకాంబరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది..ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు, సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.సర్పంచ్ దంపతులు ఎస్సై నీ శాలువాతో సన్మానించారు.. పాల్వాయి చెన్నారెడ్డి, మిరియాల శ్రీనివాస్, మాదగోని బిక్షం గౌడ్, బొల్ల వెంకటేశం,తంగెళ్ళ బిక్షం, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,మహేష్,శ్రవణ్ గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్, స్టేషనరీ కిట్ల పంపిణీ



నార్కట్ పల్లి, జూలై 29 ( ప్రజా జ్యోతి ): వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ - 104ఏ, రీజియన్ 3, జోన్ 3 లోని వాసవి క్లబ్ మరియు వాసవి క్లబ్ వనిత - నార్కట్ పల్లి ఆధ్వర్యంలో జోన్ చైర్మన్ అఫీషియల్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్ పల్లి లోని సత్రం బడిలో విద్యార్థులకు జూన్ చైర్మన్ ఉప్పల శివ, స్రవంతి ఆధ్వర్యంలోనోట్‌బుక్స్, స్టేషనరీ కిట్లు మరియు బిస్కెట్స్ పంపిణీ చేశారు.నేటి బాలరే - రేపటి పౌరులుఅనే స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక వాసవి క్లబ్ లో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మంచి కంటి సంతోష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచి కంటి సంతోష్ కుమార్ - అంజలి దుర్గ , పసునూరి సంపత్ - సుమ ,గర్రె వెంకన్న , పల్లెర్ల నాగలక్ష్మి,వాసవి క్లబ్ సభ్యులు బందారు రమేష్ ,మంచికంటి శ్రీనివాస్ - రత్నావతి , పసునూరి శ్రీనివాస్, బిల్లా కంటి శ్రీకాంత్ ,ఇదుకుల్లసంపత్, పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీసిన

**బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర**



**మిర్యాలగూడ,జూలై 29, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో వెనుకబడిన పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్. బుధవారం మిర్యాలగూడ కు చేరుకున్న ఆయనకు మిర్యాలగూడ ఆర్డీవో ఎస్ రమణారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, సహాయ సంక్షేమ అధికారి ఎస్తేర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఎస్పి అతిధి గృహంలో మునిసిపల్ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు రూపాయలకు భోజనం పథకం అమలు చేస్తున్నారా,లేదా అని అడిగితెలుసుకున్నారు . మునిసిపల్ పరిధిలో బిసి పథకాల అమలుపై ఆరా తీసి, పకడ్బందీగా పథకాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా మహిళా శక్తి క్యాంటీన్ లో ఎంత మంది బిసిలకు ఉపాధి కల్పించారని అడిగారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి,డిఎఓ, తహసీల్దార్ శ్రీనివాస్ శర్మ తదితరులున్నారు.

## ఆరుతడితోనే అధిగమిద్దాం

**- వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటలే శ్రేయస్కరం**

**- వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు**



**చౌటుప్పల్, జులై 29 ( ప్రజా జ్యోతి ):** వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఆరుతడి పంటల వైపే మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు సూచించారు. పంతంగి రైతు వేదికలో బుధవారం రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నీటి లభ్యతను బట్టి తక్కువ కాలంలో చేతికి వచ్చే కందులు, మినుములు, కూరగాయలు వంటి స్వల్పకాలిక పంటలు సాగు చేసుకోవాలని కోరారు. సకాలంలో విత్తనాలు వేసి, వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల పరిషత్ అధికారి శ్రీలత మాట్లాడుతూ... వర్షపు నీటిని పొదుపు చేసేందుకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఆ నీటిని సాగుకు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతంగి, రెడ్డిబావి సర్పంచ్‌లు కాకి శ్రీలత సుంధర్, నందగిరి వెంకట్, ఉప సర్పంచ్ బోయ సదానందం, నాయకుడు సత్యనారాయణ, ఏపీఎం ఈశ్వర్, ఏఈఓలు వెన్నెల, వీణ కుమారి, లక్ష్మణ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్టు దొంగతనాలపై ఉక్కుపాదం రైతులకు అవగాహన సదస్సు

**రైతులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలి**

**హుజూర్‌నగర్‌లో రేపు లిఫ్ట్ భద్రతపై కీలక సమావేశం కలెక్టర్,ఎస్పీ హాజరు**



**మఠంపల్లి, జూలై 29 (ప్రజా జ్యోతి):** మఠంపల్లి మండలంలోని లిఫ్ట్ సాగునీటి పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులు,లిఫ్ట్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కమిటీ సభ్యులు,గ్రామ సర్పంచులు,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తప్పనిసరిగా హాజరుకావాలని మఠంపల్లి ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ కోరారు.ఈ మేరకు గురువారం (జూలై 30) ఉదయం 9 గంటలకు హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో లిఫ్ట్ దొంగతనాలు, వాటి నివారణ చర్యలు, భద్రతా ఏర్పాట్లపై అవగాహన సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి సాగునీటి శాఖ (ఐఏడీ) అధికారులు కూడా హాజరవుతారని పేర్కొన్నారు.లిఫ్ట్‌ల భద్రతకు సంబంధించిన సూచనలు, జాగ్రత్తలు,సమన్వయ చర్యలపై చర్చించనున్నందున సంబంధిత గ్రామాల రైతులు,లిఫ్ట్ కమిటీ ప్రతినిధులు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయానికి నిరంతరం కరెంటు ఇవ్వాలి

**-బిఆర్ఎస్ యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్**




**పాలకవీడు, జులై 29(ప్రజా జ్యోతి ):** కరెంటు కోతలతో తెలంగాణ రాష్ట్రంలోని రైతులు అల్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం రోజు పాలకీడు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కరెంటు కోతలతో అల్లాడుతున్న రైతులతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ప్రభుత్వం కేసీఆర్ రైతులను రాజులు చేయడం కోసం రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను రాష్ట్రంలో ఉన్న రైతులకు అందించి రాష్ట్ర ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకున్నారు కానీ ప్రస్తుత కాలంలో కాలందించిన కరువు కన్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు తెచ్చిన కరువే రైతులను కన్నీరు పెట్టిస్తుందని మండిపడ్డారు రైతులకు 10 గంటల కరెంట్ కూడా ఎవ్వలేకపోతున్నారు అని, ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ పార్టీ రైతులకు 24 గంటల కరెంటును ఇవ్వని పక్షంలో అన్ని సబ్ స్టేషన్లలో అధికార పార్టీ నాయకులను కలుపుకునే భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు మా నాయకుల సూచనల మేరకు నిర్వహిస్థామని హెచ్చరించారు. కరెంటు పలు మార్లు వస్తూ పోతూ ఉండటం వలన ట్రాన్స్ఫార్మర్ లు కాలిపోతున్నాయని, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ లను రిపేర్ కి తీసుకెళ్లితే వెంటనే రిపేర్ చేయకుండా రోజులు గడుపుతున్నారని, నాట్లు వేసే సమయంలో ఇలా రైతులను ఇబ్బందులు పెట్టొద్దని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య, గణపతి రెడ్డి. హరి నాయక్. సైదిరెడ్డి. కొండలు .కొండ శ్రీను. బాలరాజు. వీరబాబు. కోటేశ్వరరావు. వెంకన్న .నరేష్. మధు. అఖిల్ రెడ్డి .రవి. మరియదాసు. ప్రశాంత్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ నినో ఎఫెక్ట్ తాగునీటికి తిప్పలు ఉండొద్దు

**- నీటి ఎద్దడి రాకుండా చూడాలి - జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**



**నల్లగొండ,జూలై29(ప్రజా జ్యోతి):** ఎల్ నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,అలాగే రైతులు భూములను పడావు పెట్టకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం నల్గొండ జిల్లా చందంపేట ఎంపీడీవో కార్యాలయంలో దేవరకొండ ఆర్డీవో పద్మప్రియతో కలిసి మండల స్థాయి అధికారులతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెరిగే అవకాశం తక్కువగా ఉన్నందున ఆర్డబ్ల్యూఎస్, మిషన్‌భగీరథఅధికారులునిరంతరంతాగునీటిసరఫరానుపర్యవేక్షించాలనిసూచించారు.ప్రజలునీటినిపొదుపుగావాడుకునేలాచైతన్య పరచాలన్నారు.రైతులుకందులు,మినుములు,జొన్నలుకూరగాయలు,కీరదోస వంటి తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు సాగుచేసేలా ప్రోత్సహించాలని,ఇందుకు అవసరమైన విత్తనాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అలాగే పంటలు పండించడంలో యూరియా వాడకాన్ని తగ్గించేలా చూడాలనివ్యవసాయఅధికారులకు సూచించారు.వి.బి.జి.రామ్-జీ,జలసిరి పథకాల కింద ప్రతి గ్రామపంచాయతీలో నీటి సంరక్షణ నిర్మాణాలు,ఊట కుంటలు,చెరువుల్లో పూడికతీత కమ్యూనిటీ సోక్ పిట్లు,సోలార్ లైట్లు, పాఠశాలలు, అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులకు తక్షణమేఅంచనాలురూపొందించి ఆమోదం తెలపాలన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులతో పాటు నిలిచిపోయిన గ్రామ సమాఖ్య భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో భాగంగా రెండో విడత లబ్ధిదారుల గుడిసెల పరిశీలనను త్వరగా పూర్తి చేయాలని,మొదటి విడత మంజూరైన ఇళ్ల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ముసురు వర్షాల నేపథ్యంలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లుకు సూచించారు. గువ్వలగుట్ట గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్డీవోనుఆదేశించారు.ఈసమావేశంలోదేవరకొండఆర్డీవోబి.పద్మప్రియ,తహసీల్దార్‌సత్యనారాయణ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మూసి కలుషిత జలాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

**-500 ఎకరాల సన్నకారు రైతుల ఆవేదనను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి**

**-బీఎస్పీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి కత్తుల కాన్షీరామ్**

**రామన్నపేట, జూలై 29 (ప్రజా జ్యోతి) :** మూసి కలుషిత జలాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని బిఎస్పి భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి కత్తుల కాన్షీరామ్ అన్నారు. బుధవారం మండలంలోని మునిపంపుల గ్రామకంఠం గుండా వెళ్లే ఆసిఫ్‌నగర్ కాలువ (మూసి కాలువ) ను బహుజన సమాజ్ పార్టీ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా కాన్షీరామ్ఎ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం నుండి విడుదలయ్యే కలుషిత మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు మూసి ద్వారా నాగారం, తుమ్మలగూడెం, శోభనాద్రిపురం, నీర్నెముల, దుబ్బాక గ్రామాల మీదుగా ఈ ప్రాంతానికి చేరి ఆసిఫ్‌నగర్ కాలువలో ప్రవహిస్తుందున ఈ కలుషిత నీటితోనే రైతులు వరి, కూరగాయ పంటలు, ఇతర పంటలు చేయాల్సి వస్తుంది. దీనివల్ల నేలసారం దెబ్బ తినడమే కాకుండా, పండే పంటలు కూడా కలుషితమై రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. అంతేకాకుండా పశువులు, గొర్లు, మేకలు, ప్రజల ఆరోగ్యానికీ తీవ్రమైన ముప్పుగా మారిందన్నారు. ఈ నీటిని తాకడానికే ప్రజలు భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని,ఎ బట్టలు ఉతకడానికి కూడా ఉపయోగించలేని స్థాయిలో కాలుష్యం ఉందని తెలిపారు.మునిపంపుల గ్రామ పరిధిలో ఈ కాలువకు అవతల ఉన్న సుమారు 500 ఎకరాల సన్నకారు రైతుల భూములకు చేరుకోవాలంటే రైతులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోందన్నారు. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రైతులు ఎకరం, రెండు ఎకరాలు, అర ఎకరం వంటి చిన్న భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వారి జీవనాధారం ఈ సమస్యతో ప్రమాదంలో పడిందన్నారు.వర్షాలు వచ్చినప్పుడు ఈ కాలువలో నీటి ప్రవాహం మరింత ఉద్ధృతంగా మారి రైతులు, వ్యవసాయ కూలీలు కాలువ దాటలేని పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. కలుషిత జలాల కారణంగా పాములు, విషజంతువులు అధికంగా సంచరిస్తుండటంతో రైతులు తీవ్ర



భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం కాంగ్రెస్ ఎమ్మెల్యే, స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కాలువపై వంతెన నిర్మిస్తామని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారాలు మారినా రైతుల కష్టాలు మాత్రం మారలేదని, హామీలు మాత్రమే మిగిలాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించకపోతే బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి మండల, జిల్లా స్థాయిలో ఆందోళనలు నిర్వహించడంతో పాటు ఇరిగేషన్ శాఖ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాలయాల ఎదుట శాంతియుత ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ఈ సమస్యను రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గ్యార శేఖర్, నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, మండల నాయకులు బెల్లి మల్లయ్య గౌడ్ పాటు స్థానిక రైతులు, రాములమ్మ ,లింగయ్య వెంకన్న సైదులు పాపయ్య గార్లు మరియు రేణుక నిర్మలా ఎల్లమ్మ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హత కలిగిన ఓటరు నమోదు కావాలి

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



**బయ్యారం,జులై 29. ప్రజా జ్యోతి** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ..ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి అర్హత కలిగిన వ్యక్తి ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకుని ఆ హక్కును పరిరక్షించుకోవాలని అన్నారు.ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు మరియు స్వయంగా ఫారమ్‌లు నింపలేని వారికి ప్రత్యేక సహకారం అందించి ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని సూచించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు బూత్ లెవల్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి అర్హత కలిగిన వ్యక్తి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం ప్రజాస్వామ్య పరిరక్షణలో ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఓటర్లకు ఎలాంటి సందేహాలు, సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు అందుబాటులో ఉండాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాలకంటి సీతారాం రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ గిద్దంకుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొమ్మకంటి రాంబాబు,నిమ్మగడ్డ శివ,ప్రశాంత్,కారుబోతుల రామ్మూర్తి,చల్లసురేశ్,గూగులోత్ మహేష్,సూరం సుధాకర్ రెడ్డి,ఈసం వెంకటేశ్వర్లు,కేస నిరంజన్,బానోత్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ కలకోట్ల మల్లేష్



**తుంగతుర్తి, జూలై 29,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన చింతకుంట్ల జానకి మంగళవారం అనారోగ్యంతో మృతి మృతి చెందగా విషయం తెలుసుకున్న సంగెం గ్రామ సర్పంచ్ కలకోట్ల మల్లేష్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన ఆయన, వారి ఆపద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట గుడి తండా సర్పంచ్ ఝాన్సీ శ్రీను, గ్రామస్తులు మంగళపల్లి నాగరాజు, సునీల్, నవీన్ తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీలకు 'మధ్యాహ్న' భారం

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలో 663 ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ నిర్వహిస్తోంది. ఈ పాఠశాలల్లో 39,132 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన పథకం కింద అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను భరిస్తోంది. మధ్యాహ్న భోజనం అందించడానికి 1,233 కుక్స్ కం హెల్పర్స్ ఏజెన్సీలుగా పనిచేస్తున్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం వంటలు చేసి వడ్డిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం ప్రస్తుతం రోజువారి చార్జీల కింద ఏజెన్సీలకు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులకు రూ.6.78పైసలు, ప్రా?థమికోన్నత (6 నుంచి 8వ తరగతి) విద్యార్థులకు రూ.10.17, ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు రూ.13.17 చెల్లిస్తున్నారు. కోడిగుడ్డుకు అదనంగా రూ.6 చెల్లిస్తారు. ప్రస్తుత మెనూ ప్రకారం వారంలో మూడు రోజులు ఒక్కో విద్యార్థికి ఒక్కో కోడిగుడ్డును అందించాల్సి ఉంటుంది. అదేవిధంగా పారితోషికంగా నెలకు రూ.3వేలు చెల్లించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకోసం ప్రభుత్వం అందిస్తున్న మెస్‌చార్జీ, వంట ఖర్చులు మార్కెట్ ధరల ప్రకారం ఏమాత్రం సరిపోని పరిస్థితులు ఉన్నాయి. విద్యార్థులకు వారంలో మూడు రోజులు అందించే ఒక్క కోడిగుడ్డుపైనే రూ.2 అదనపు భారం ఏజెన్సీలపై పడుతోంది. వంటగ్యాస్, కూరగాయలు ధరల పెరుగుదలతో ఏజెన్సీల నిర్వహణ మోయలేని భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల్లో పౌరసరఫరాల శాఖ సరఫరా చేసే సన్నబియ్యం మినహా మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం సిద్ధం చేయడానికి అవసరమైన నిత్యావసర సరుకులు ఏజెన్సీలే సమకూర్చాల్సి ఉంటుంది. దీంతో ప్రస్తుతం పెరుగుతున్న ధరల ప్రకారం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా వారానికి మూడు కోడిగుడ్లు అందించడం ద్వారానే జిల్లా వ్యాప్తంగా గల ఏజెన్సీలకు రూ.70.43 లక్షల భారం పడుతోంది. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో సోమవారం నుంచి శనివారం వరకు మెనూ నిర్ణయించింది. ఈ మెనూ ప్రకారం కూరగాయలు, సాంబారు, పప్పు దినుసులు, ఆకు కూరలతోపాటు చిక్కి వంటి పోషకాహార పదార్థాలను అందించాల్సి ఉంటుంది. అయితే పెరిగిన నిత్యావసర సరకుల ధరలతో నాణ్యమైన భోజనం అందించడం కష్టసాధ్యమవుతుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల ప్రభావం కూరగాయల దిగుబడిపై పడింది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న టమాట, బీరకాయ, బెండకాయ, బీన్స్, క్యారెట్, ఆకుకూరల ధరలు సైతం గణనీయంగా పెరిగాయి. పప్పులు, వంట నూనె, పసుపు, కారం ఇతర మసాల దినుసుల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి.